# టీబీ వ్యాధిపై అవగాహన ఉండాలి

మారేడ్‌పల్లి, అక్టోబర్ 31: సికింద్రాబాద్ ఎస్పీ రోడ్డులోని రాయల్ రివే హోటల్‌లో టీబీ అలెర్ట్ ఇండియా ఆధ్వర్యంలో టీబీ అంబాసిడర్లుగా వ్యవహరిస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు, ఆశ వర్కర్లు, స్థానిక లీడర్లు తదితరులతో అవగాహన, వారి అనుభవాలను పంచుకునేందుకు సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు రమేష్, రాజు, కాసీంలతో కలిసి ఆయన మాట్లాడుతూ...టీబీ వ్యాధి పై ప్రజల్లో పూర్తిగా అవగాహన లేకపోవడం మూలంగా రోగుల సంఖ్య పెరుగుతుందన్నారు. గత ఏడాది నుంచి ప్రభుత్వ సంస్థలతో కలిసి టీబీ అలెర్ట్ ఇండియా తెలంగాణాలో టీబీ అంబాసిడర్లతో ఆయా ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏడాదికి కోటి మంది టీబీ వ్యాధి భారిన పడుతుండగా మన దేశంలో 25 లక్షల మంది ఉంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా టీబీ అంబాసిడర్లకు ఎదురైన ఘటన గురించి సదస్సులో వివరించారు. 6 నెలల పాటు సరియైన మందులు వాడితే పూర్తి నయం చేయవచ్చన్నారు. కొవిడ్ లక్షణాలు కూడా టీబీ లాగే ఉంటున్నాయని అందుకే ప్రజల్లో అనేక అనుమానాలు వస్తున్నాయన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వికాస్


**వాహనదారులకు ఇబ్బందులు లేకుండా..!** బొల్లారం ముత్యాలమ్మ దేవాలయం ఆవరణలో వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా మంగళవారం ట్రాఫిక్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో సీఐ మధుబాబు,ఎస్సై శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.
– బొల్లారం,అక్టోబర్ 31


**నివాళి:** సర్దార్‌వల్లా భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం బొల్లారం కంటోన్మెంట్ దవాఖానలో సర్దార్ వల్లా భాయ్ పటేల్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ రామక్రిష్ణ,కిరణ్ కుమార్,ధనుంజయ్ చారీ,సత్యశీల్ తదితరులు పాల్గొన్నారు.– బొల్లారం,

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి


ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఈఆర్ఓ సేవా ఎస్లావత్

**జూబ్లీహిల్స్, అక్టోబర్ 31 :** అర్హులందరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జూబ్లీహిల్స్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ సేవా ఎస్లావత్ పేర్కొన్నారు. మంగళవారం యూసుఫ్‌గూడ సర్కిల్‌లో ఓటు ప్రాధాన్యతపై ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేశారు.

**వంద శాతం ఓటింగ్‌కు కృషి చేయాలి : ఆర్వో రవి**

పోలింగ్ డే సందర్భంగా వందశాతం ఓటింగ్‌కు కృషి చేయాలని.. అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సికింద్రాబాద్ ఆర్డీఓ, జూబ్లీహిల్స్ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ రవి పేర్కొన్నారు. మంగళవారం ఎన్నికల అధికారులు, సిబ్బందితో ఓటు హక్కు ప్రాధాన్యత ప్రచారంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఈనెల 30 న జరగనున్న ఎన్నికల్లో పూర్తిస్థాయి ఓటింగ్ నమోదు అయ్యేలా అధికారులు తమవంతు కృషిచేయాలన్నారు.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన

ఎర్రగడ్డ, అక్టోబర్ 31: ఎర్రగడ్డలోని ప్రభుత్వ ఆయుర్వేద చికిత్సాలయం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఎర్రగడ్డ డివిజన్ కల్యాణ్‌నగర్ వెంచర్–3 కాలనీ వివేకానంద పార్కులో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 200 మంది వైద్య పరీక్షలు చేయించుకోగా వారందరికీ మందులు అందజేశారు. దీర్ఘకాలిక వ్యాధులైన మధుమేహం, రక్తపోటు, పక్షవాతం, కీళ్లనొప్పులు వంటి సమస్యలతో బాధపడుతున్న వాళ్లకు ప్రత్యేక పరీక్షలు జరిపారు. సంఘ సేవకులు, ట్రాన్స్‌కో అధికారి కళ్లెం శ్రీనివాస్‌రెడ్డితో పాటు వెంచర్–3 సంక్షేమ సంఘం ప్రతినిధులు ప్రభాకర్‌రావు, వీరేంద ర్‌రెడ్డి, సుబ్బారావు , తదితరులు ఈ శిబిరం నిర్వహణకు సహకరించారు. శిబిరంలో ఆయుర్వేద దవాఖాన వైద్యులు రాజేశ్వరి, చంద్రశేఖర్, కవితారాథోడ్, మంజుల, గీత, నర్సింహ, పలువురు హౌజ్ సర్జన్లు, సిబ్బంది సేవలను అందించారు.

# మెరుగైన వైద్య సేవలు అందజేస్తాం

### జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ రఘునాథ్‌స్వామి

మల్కాజిగిరి, అక్టోబర్ 31: ప్రజలకు మెరుగైన సేవలు అందజేస్తామని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా వైద్య అధికారి డాక్టర్ రఘునాథ్‌స్వామి అన్నారు. మంగళవారం అల్వాల్‌లో రూ.897కోట్లతో 1,200బెడ్స్ కోసం నిర్మిస్తున్న తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ దవాఖాన, అల్వాల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణపనులను జిల్లా వైద్య శాఖ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ రఘునాథ్‌స్వామి మాట్లాడుతూ.. జిల్లా ప్రజలతో పాటు పక్క జిల్లాల ప్రజలకు అందుబాటులో ఆధునిక వైద్య ఆరోగ్య సేవలు అందజేయడానికి దవాఖానతో పాటు మహిళల కోసం ప్రత్యేక విభాగాన్ని నిర్మిస్తున్నామని అన్నారు. నిర్మాణపనులు వేగవంతంగా జరుగుతున్నాయని, నిర్మాణ పనులను అధికారులు పరిశీలిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి జోన్ వైద్య అధికారి డాక్టర్ రమ్‌కుమార్, ఇంజనీర్లు పాల్గొన్నారు.

# సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికి సీఎం కృషి

చర్లపల్లి, అక్టోబర్ 31 : సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేశారని ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీ కన్వెన్షన్ హాల్‌లో కాప్రా సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల యజమానుల సమాఖ్య ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి.. అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటించి ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు సౌకర్యాలు కల్పించడంతో పాటు వారికి కావల్సిన వనరులను సీఎం కేసీఆర్ సమకూర్చారని ఆయన గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమన్నారు.

అనంతరం కాప్రా సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల యజమానులు మాట్లాడుతూ ..వచ్చే ఎన్నికల్లో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, గొల్లూరి అంజయ్యతో పాటు కాప్రా చిన్న తరహా, సూక్ష్మ పరిశ్రమల యజమానులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్టు

ఎర్రగడ్డ, అక్టోబర్ 31: అర్ధరాత్రి గంజాయిని తరలిస్తున్న ఇద్దరు యువకులను బోరబండ పోలీసులు పట్టుకున్నారు. డీఐ భూపాల్ గౌడ్ తెలిపిన ప్రకారం.. సోమవారం అర్ధరాత్రి పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా విజేత థియేటర్ సమీపంలో ఇద్దరు యువకులు అనుమానాస్పదంగా తిరుగుతుండగా.. అనుమానం వచ్చి వారిని తనిఖీ చేయగా.. గంజాయి లభించింది. వెంటనే వారిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడినవారిలో బోరబండ హెచ్ఎఫ్ నగర్‌కు చెందిన సయ్యద్‌ఫయాజ్ , ఒడిశాకు చెందిన సరోజ్‌కుమార్ దాస్ ఉన్నారు. ఈ ఇద్దరూ ప్రైవేటు ఉద్యోగులే. వారి నుంచి 1700 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని, రిమాండ్‌కు తరలించారు.

IN THE COURT OF THE HON'BLE ADDL SENIOR CIVIL JUDGE AT SIDDIPET
IA 45 OF 2023
IN
OS.NO. 51 OF 2022

Between:
Karra Thirupathi Reddy
...Petitioner /Plaintiff
And
Karra Surender Reddy and 2 Others
...Respondents/Defendants

To
Sri Thumukunta Jagadhish Reddy S/o Sathi reddy aged about 54 Years, Occu, Business R/o. Plot No. 18, Ganeshnager colony, Seetharampuram, and New Boinpally Hyderabad Telangana 500011
**(Respondent /defendant No.3)**

Please take notice that, the Petitioner/ Plaintiff has filed interim application before the above Hon'ble Court for imp lead petition in IA. No. 45 of 2023 in OS.No. 51 of 2022 against you and same is posted for your appearance on 7-11-2023 at 10-30 a.m., before the **HON'BLE ADDL.SENIOR CIVIL JUDGE COURT AT SIDDIPET,** either in person or through your counsel at 10-30 A.M. if you fail to appear before the above Hon'ble Court the matter will be decided on merits

**//BY ORDER OF THE HON'BLE COURT//**
**Sd/- Gampala Raghunandan Reddy**
ADVOCATE
R/o H.No. 19-61/4A, Opp: New Bus stand Milan Garden Road Siddipet Town & District
Mobile Nos.9963645579, 9866923293

## కేఎల్ .ఉదయ్ కిరణ్‌కు డాక్టరేట్ అవార్డు

బొల్లారం,అక్టోబర్ 31;ఉస్మానియా యూనివర్సిటీలో జరుగుతున్న 83వ స్నాతకోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం బొల్లారం కు చెందిన కేఎల్.ఉదయ్ కిరణ్ కు ఇంజినీరింగ్ విభాగం(పారామెట్రిక్ ఆప్టిమైజేషన్ ఆఫ్ టేపర్ కట్టింగ్ ప్రాసెస్(ఏఐఎస్ఐ డీ2)లో పీహెచ్‌డీ( డాక్టరేట్) పట్టాను శాంతన్ నారాయణ్,సీఈఓ (ఆడోబ్,యూఎస్ఏ),వీసీ డి.రవీందర్ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..డాక్టరేట్ అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.




# యువతి పరార్

వెంగళరావునగర్, అక్టోబర్ 31: చిల్డ్రన్ హోం బాత్రూమ్ లోని కిటికీని తొలగించి ఓ విద్యార్థిని పరారైంది. ఈ సంఘటన మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు కథనం మేరకు.. వెంగళరావునగర్ డివిజన్..మధురానగర్‌లోని స్టేట్ హోం ఆవరణలోని చిల్డ్రన్ హోంలో ఓ యువతి (19) ఆశ్రయం పొందుతుంది. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదివే విద్యార్థిని బాత్రూమ్‌లో ఏకాంతంగా ఎక్కువ సమయం గడుపుతుంది. అనుమానించిన హోం నిర్వాహకులు ఆ యువతి బ్యాగ్‌ను తనిఖీ చేశారు. బ్యాగులో సెల్‌ఫోన్ కనిపించింది. ఆమె డైరీ తెరిచి చూసిన అధికారులు కడపకు చెందిన ఇంజినీరింగ్ రెండో సంవత్సరం చదివే విద్యార్థితో చనువుగా ఉంటున్నట్లు తెలుసుకున్నారు. ప్రియుడి గురించి అధికారులు ఆరా తీయడం ఆమెకు నచ్చలేదు. ఆదివారం రాత్రి హోం బెడ్‌పైన నిద్రించిన ఆమె తెల్లారిన తర్వాత చూస్తే కనిపించలేదు. బాత్రూమ్ కిటికీ తొలగించి ఉంది.

అందరూ గాఢ నిద్రలో ఉన్న సమయంలో బాత్రూమ్ కిటికి తొలగించి దూకి పారి పోయినట్టు గ్రహించిన సిబ్బంది ముంతాజ్ బేగం ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లారు. మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కాలేజీకి వెళ్లిన విద్యార్థిని అదృశ్యం..

ఎర్రగడ్డ, అక్టోబర్ 31: కాలేజీకి వెళ్లిన ఓ విద్యార్థిని అదృశ్యమైంది. ఈ సంఘటన బోరబండ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. డీఐ భూపాల్‌గౌడ్ తెలిపిన ప్రకారం., ఎస్పీఆర్ హిల్స్ వినాయక్‌నగర్‌కు చెందిన ఇమాన్యుయేల్ కూతురు జోయ్స్‌మేరీ ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నది. రోజు మాదిరిగా మేరీ సోమవారం ఉదయం కాలేజీకని వెళ్లి ..రాత్రి వరకు ఇంటికి రాలేదు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పలు ప్రాంతాలు, కాలేజ్ వద్ద ఆరా తీసినా ఆచూకీ లభించలేదు. దీంతో మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.


జోయ్స్‌మేరీ(ఫైల్)

## పీఎన్‌బీ ఆధ్వర్యంలో విజిలెన్స్ వాకథాన్

జూబ్లీహిల్స్, అక్టోబర్ 31: విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ సందర్భంగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆధ్వర్యంలో విజిలెన్స్ వాకథాన్ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం నెక్లెస్ రోడ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పీఎన్‌బీ జోనల్ హెడ్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ్, సీనియర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.